# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | మంగళవారం 12-10-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 65 | పేజీలు:4 | వెల: రూ.1/-


## జమ్మూ కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ఐదుగురు జవాన్లు వీరమరణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 11:జమ్మూ కాశ్మీర్ వరుస ఎన్‌కౌంటర్లతో అట్టుడుకుతోంది. తీవ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య భీకర కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా రాజౌరీ జిల్లాలో మరో ఎన్ కౌంటర్ చోటు చేసుకుంది. భద్రతా బలగాలు, టెర్రరిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీఓ)తో పాటు నలుగురు జవాన్లు మొత్తంగా ఐదుగురు జవాన్లు వీరమరణం పొందారు. సోమవారం ఒకే రోజు మూడు ప్రాంతాల్లో ఎన్ కౌంటర్లు చోటు చేసుకున్నాయి.అనంత్ నాగ్, బందిపోరాలో ఉదయం పోలీసులు, టెర్రరిస్టులకు మధ్య ఎన్ కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు టెర్రరిస్టులను బలగాలు మట్టుపెట్టాయి. తాజాగా రాజౌరీలో ఎన్ కౌంటర్ చోటు చేసుకుంది. ఆఫ్గన్‌ను తాలిబన్లు చేజిక్కించుకున్న తరువాత నుంచి జమ్ము కాశ్మీర్లో తీవ్రవాదుల కదలికలు ఎక్కువయ్యాయి. మరోమారు భారత్ తో పెద్ద దాడి చేసేందుకు లష్కర్ ఏ తోయిబా, జైష్ ఏ మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలు పథకాలు రచిస్తున్నాయి. అయితే భద్రతా బలగాలు మాత్రం ఎప్పటికప్పుడు ఉగ్రవాద కుట్రల్ని భగ్నం చేస్తున్నాయి.

## చినజీయర్ స్వామిని కుటుంబ సమేతంగా కలిసిన సీఎం కేసీఆర్



హైదరాబాద్ , అక్టోబర్ 11:రంగారెడ్డి జిల్లా పరిధిలోని ముచ్చింతల్‌లోని చినజీయర్ స్వామి ఆశ్రమానికి సీఎం కేసీఆర్ కుటుంబ సమేతంగా సోమవారం మధ్యాహ్నం వెళ్లారు. ముచ్చింతల్ ఆశ్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను శాలువాలతో చినజీయర్ స్వామి సత్కరించి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జీవ ప్రాంగణంలోని కుటీరంలో చినజీయర్ స్వామితో సమావేశమైన సీఎం కేసీఆర్.. భగవత్ రామానుజాచార్య ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రామానుజ సహస్రాబ్ది ఉత్సవం సందర్భంగా కుటీర ప్రాంగణంలో సీఎం కేసీఆర్ మొక్కలు నాటారు.సమతామూర్తి విగ్రహావిష్కరణకు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, కేంద్రమంత్రులు, ఆయా రాష్ట్రాల సీఎంలను చినజీయర్ స్వామి ఆహ్వానించిన విషయం తెలిసిందే. రామానుజ సహస్రాబ్ది ఉత్సవాల సందర్భంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 5న సమతామూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు.

## 'మా' సభ్యత్వానికి ప్రకాశ్ రాజ్ రాజీనామాపై స్పందించిన విష్ణు

హైదరాబాద్ , అక్టోబర్ 11:ఉత్కంఠభరితంగా సాగిన మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) ఎన్నికల్లో మంచు విష్ణు ఘనవిజయం సాధించారు. ఈ క్రమంలో ఎన్నికల్లో ఓడిపోయిన ప్రకాశ్ రాజ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన 'మా' సభ్యత్వానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ నిర్ణయంపై మంచు విష్ణు స్పందించారు. తనకు, ప్రకాశ్ రాజ్‌కు మధ్య జరిగిన వాట్సాప్ సంభాషణ స్క్రీన్‌షాట్‌ను ట్విట్టర్‌లో విష్ణు షేర్ చేశారు. 'భవిష్యత్తు కోసం మనం ఎప్పటికీ ఒకటే' అంటూ పోస్ట్ చేశారు. 'మా' ఎన్నికల్లో విజయం సాధించిన విష్ణుకు అభినందనలు తెలిపిన ప్రకాశ్ రాజ్.. తాను 'మా' సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తన నిర్ణయాన్ని ఆమోదించాలని విష్ణును కోరారు. సభ్యత్వం లేకపోయినా తన సహాయం కావలసినప్పుడు అందుబాటులో ఉంటానని చెప్పారు. అయితే ఈ నిర్ణయంతో తాను సంతోషంగా లేనని విష్ణు తెలిపారు. గెలుపోటములు సహజమని, ఇలా భావోద్వేగంలో నిర్ణయం తీసుకోవడం కరెక్ట్ కాదని ప్రకాశ్ రాజ్‌కు వివరించారు.

తమ కుటుంబంలో ప్రకాశ్ రాజ్ ముఖ్యమైన వ్యక్తని, ఆయన ఆలోచనల అవసరం తనకు ఉంటుందని అన్నారు. కలిసి పనిచేద్దామని చెప్పారు. అలాగే తనకు వాట్సాప్‌లో బదులివ్వొద్దని, తాను సమయం చూసుకొని స్వయంగా ప్రకాశ్ రాజ్‌ను కలిసి ఈ విషయంపై మాట్లాడతానని పేర్కొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల రక్తదానం.. ప్రశంసించిన సీపీ అంజనీ కుమార్



హైదరాబాద్ , అక్టోబర్ 11: హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ పోలీసులు సోమవారం నాంపల్లిలోని రెడ్ రోజ్ గార్డెన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై బ్లడ్ డోనేషన్ క్యాంపును ప్రారంభించారు.


ఈ సందర్భంగా సీపీ అంజనీ కుమార్ మాట్లాడుతూ.. ట్రాఫిక్ పోలీసులు రక్తదాన శిబిరం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పోలీసులు, ప్రజలు దానం చేసిన రక్తం నీలోఫర్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్‌కు తీసుకెళ్తారని, ఎవరికైనా ఎమర్జెన్సీ ఉంటే అక్కడకు వెళ్లొచ్చని సీపీ సూచించారు. బ్లడ్ డోనేషన్ క్యాంపుతో పాటు ఇలాంటి మెడికల్ క్యాంపులు మరిన్ని నిర్వహించాలని ట్రాఫిక్ పోలీసులను సీపీ అంజనీ కుమార్ కోరారు.

## టెన్త్ విద్యార్థులకు పరీక్షా సమయం అరగంట పెంపు

హైదరాబాద్ , అక్టోబర్ 11: రాష్ట్రంలోని పదో తరగతి విద్యార్థులకు విద్యాశాఖ శుభవార్త వినిపించింది. ప్రస్తుతం పరీక్షా సమయం 2 గంటల 45 నిమిషాలు కాగా.. దీన్ని 3 గంటల 15 నిమిషాలకు పెంచింది. ప్రశ్నల్లో మరిన్ని ఛాయిస్‌లు ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించింది. బోర్డు పరీక్షకు 80 మార్కులు, ఎఫ్ఏ పరీక్షలకు 20 మార్కులు కేటాయించనున్నారు. సైన్స్ పరీక్షలు భౌతిక, జీవశాస్త్రాలకు వేర్వేరు సమాధాన పత్రాలు ఇవ్వనున్నారు. 2021-22 విద్యా సంవత్సరానికి గానూ.. 11 పేపర్లకు బదులుగా ఆరు పేపర్లతోనే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒక్కో సబ్జెక్టుకు ఒక్కో పేపరే పరీక్ష నిర్వహించనున్నారు. అయితే ఈ ఏడాదికి గానూ ఉర్దూను సెకండ్ ల్యాంగ్వేజ్‌ను పరిగణిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు పది పరీక్షల విధానంపై విద్యాశాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు.

### చరిత్రలో నేటినిజం


నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం


ప్రతిగ - పటజోతలు గాను

శాతిగ - చెట వాం దున ట్టి రేరాజునగస్

ప్రొతలతో - చేతలతో

శ్రీ తిరుమల రామచంద్ర శేషు షీ నాండెన్

-రాధశ్రీ



(అక్టోబర్ 12 కవి తిరుమలరామచంద్ర వర్ధంతి...)

సెల్: 9494481210

## రాష్ట్రంలో కరోనా తగ్గుముఖం : డీహెచ్ శ్రీనివాసరావు

హైదరాబాద్ , అక్టోబర్ 11:గత మూడు నెలలుగా రాష్ట్రంలో కరోనా తగ్గుముఖం పట్టిందని వైద్యారోగ్యశాఖ సంచాలకులు శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. కొవిడ్ రికవరీ రేటు చాలా పెరిగిందని తెలిపారు. దాదాపు ప్రస్తుతం కరోనా ముందు పరిస్థితులు కనిపిస్తున్నాయని, సాధారణ జీవనంలోకి వస్తున్నామన్నారు. పండుగల నేపథ్యంలో ప్రజలంతా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు కరోనా సోకని వారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

మహమ్మారి ఇంకా పూర్తిగా కనుమరుగు కాలేదని, పండుగలు.. విందులు.. షాపింగ్ సమయాల్లో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. డిసెంబర్ వరకు మరిన్ని జాగ్రత్తలు తప్పనిసరని, ప్రజలంతా మాస్కులు ధరించాలని సూచించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 2.01కోట్ల మందికి కనీసం ఒక డోసు కొవిడ్ టీకా ఇచ్చామని, 38శాతం మందికి రెండు డోసులు ఇచ్చినట్లు డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. రెండు డోసులు తీసుకుంటేనే కొవిడ్ పూర్తి రక్షణ లభిస్తుందన్నారు.

## టెన్త్ క్లాసులో ఆరు పేపర్లే.. స్పష్టత ఇచ్చిన సర్కార్

హైదరాబాద్ , అక్టోబర్ 11:పదో తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 2021-22 విద్యా సంవత్సరానికి గానూ.. 11 పేపర్లకు బదులుగా ఆరు పేపర్లతోనే పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. ఒక్కో సబ్జెక్టుకు ఒక్కో పేపరే పరీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు పది పరీక్షల విధానంపై విద్యాశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

## బాలికలకు తోడ్పాటు అందిద్దాం: మంత్రి సత్యవతి

హైదరాబాద్ , అక్టోబర్ 11:అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలందరికీ మంత్రి సత్యవతి రాథోడ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది 'డిజిటల్ జనరేషన్-అవర్ జనరేషన్' అనే నినాదంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకొంటున్నామని చెప్పారు. కరోనా మహమ్మారి నేపథ్యంలో ఆడ పిల్లల చదువులు ఆగిపోవద్దనేదే దీని ఉద్దేశమని తెలిపారు. ఈ లక్ష్య సాధనలో మనమంతా భాగమై బాలికలకు డిజిటల్ విద్య అందించి, వారి గొప్పతనాన్ని వెలికితీసి ప్రపంచానికి చాటడంలో పూర్తి తోడ్పాటు అందించాలని మంత్రి సత్యవతి పిలుపునిచ్చారు.రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం బాలురకు సమానంగా.. బాలికల విద్యకు, విద్యా సంస్థలలో డిజిటల్ విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు, బాలికలకు రక్షణ కల్పిస్తున్నామని, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. బాలికా విద్యను ప్రోత్సహించడంలో భాగంగా పదో తరగతి, ఇంటర్‌లో టాపర్స్‌గా నిలిచిన బాలికలకు రూ.2500, రూ.5 వేలు, రూ.10 వేలు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామని చెప్పారు.

## గెజిట్ అమలును వాయిదా వేయండి: రజత్ కుమార్

హైదరాబాద్ , అక్టోబర్ 11: నదీ జలాల విషయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గెజిట్ అమలును వాయిదా వేయాలని నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్ కోరారు. ఈ నెల 14 నుంచి గెజిట్ నోటిఫికేషన్ అమల్లోకి రానుందని, దానిని కొద్దికాలంపాటు వాయిదా వేయాలన్నారు. గోదావరి నదిపై ఉన్న పెద్దవాగు బోర్డు పరిధిలోకి వెళుందని చెప్పారు. సోమవారం మధ్యాహ్నం జరగనున్న గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) సమావేశంలో దీనిపై చర్చిస్తామన్నారు.

పెద్దవాగు పరిధిలో రెండు వేల ఎకరాల ఆయకట్టు తెలంగాణకు, 13 వేల ఎకరాల ఆయకట్టు ఆంధ్రప్రదేశ్‌కు ఉందన్నారు. ఏపీ కోరుతున్నట్లు మిగతా ప్రాజెక్టులు బోర్డు పరిధిలోకి ఇప్పట్లో వచ్చే అవకాశం లేదని చెప్పారు. ప్రాజెక్టులకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. సీఎం కేసీఆర్ ఇప్పటికే ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారని, గెజిట్ అమలుకు గడువు కావాలని కోరారన్నారు. ప్రస్తుతం గోదావరి బోర్డు పరిధిలోకి ఒక్క పెద్దవాగు మాత్రమే వస్తుందని చెప్పారు. సబ్‌కమిటీ నివేదికలపై చర్చిస్తామన్నారు.

## దేశంలో విద్యుత్ సంక్షోభం.. కేంద్రమంత్రులతో అమిత్‌షా భేటీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 11: దేశంలో బొగ్గు కొరత, విద్యుత్ సంక్షోభం భయాల మధ్య కేంద్రం చర్యలకు ఉపక్రమించింది. ఈ క్రమంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సోమవారం ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్కే సింగ్, బొగ్గుశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీతో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ అధికారులు సైతం సమావేశానికి హాజరయ్యారు. బొగ్గు కొరత దృష్ట్యా అనేక రాష్ట్రాలు విద్యుత్ ఉత్పత్తికి ఆటంకం కలిగే అవకాశం ఉందని హెచ్చరించాయి. అయితే, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల డిమాండ్‌కు సరిపోయేంత బొగ్గు దేశంలో అందుబాటులో ఉందని కోల్ మినిస్ట్రీ చెబుతున్నది. దేశంలో విద్యుత్ సరఫరాకు అంతరాయంపై వస్తున్న వార్తలు తప్పని మంత్రిత్వ శాఖ కొట్టిపారేసింది. ఇదిలా ఉండగా.. బొగ్గు కొరత కారణంగా దేశవ్యాప్తంగా 13 థర్మల్ విద్యుత్ ప్లాంట్లు ఆదివారం మూతపడ్డాయి.

## ప్రపంచాన్ని అనుసంధానించడంలో స్పేస్‌ది కీలకపాత్ర : ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, అక్టోబర్ 11:ఇండియన్ స్పేస్ అసోసియేశన్ (ఐఎస్ పిఎ) ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భం లో స్పేస్ ఇండస్ట్రీ కి చెందిన ప్రతినిధుల తో ఆయన సమావేశమయ్యారు.

శ్రోతల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఈ రోజు న ఇద్దరు దేశ గొప్ప పుత్రుల జయంతి కూడాను. వారే భారత్ రత్న జయప్రకాశ్ నారాయణ్, భారత్ రత్న నానాజీ దేశ్ ముఖ్ లు అని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశాని కి ఒక దిశ ను చూపడం లో ఈ మహానుభావులు ఇరువురూ ఒక పెద్ద పాత్ర ను పోషించారు అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రతి ఒక్కరి ని వెంట తీసుకు పోతూ, అందరి ప్రయాసల తో దేశం లో పెద్ద పెద్ద మార్పుల ను ఏ విధం గా సాకారం చేయవచ్చో వీరు నిరూపించారు అని ఆయన అన్నారు. జీవనం పట్ల వారికి ఉన్న సిద్ధాంతం మనకు ఈ రోజు కు కూడా ప్రేరణ ను ఇస్తున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. ఆ మహనీయులిద్దరికి ప్రధాన మంత్రి శ్రద్ధాంజలి ఘటించారు.

భారతదేశం లో ప్రస్తుతం ఉన్నంతటి ఒక నిర్ణయాత్మక ప్రభుత్వం మునుపు ఎన్నడు లేదు అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. ప్రస్తుతం అంతరిక్ష రంగం లో, స్పేస్ టెక్నాలజీ లో చోటు చేసుకొంటున్న ప్రధాన సంస్కరణ లు దీనికి ఒక ఉదాహరణ గా ఉన్నాయి అని ఆయన అన్నారు. ఇండియన్ స్పేస్ అసోసియేశన్ (ఐఎస్ పిఎ) స్థాపన కోసం ముందుకు వచ్చిన వారందరికీ ఆయన అభినందన లు తెలిపారు.

అంతరిక్ష రంగ సంస్కరణ ల విషయం లో భారత ప్రభుత్వ విధానం 4 స్తంభాల పై ఆధారపడి ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. వాటిలో ఒకటో స్తంభం - నూతన ఆవిష్కరణ ల కోసం ప్రైవేటు రంగాని కి స్వేచ్ఛ ను ఇవ్వడం, రెండో స్తంభం- ప్రభుత్వం ఒక సమన్వయ కర్త పాత్ర ను వహించడం, మూడో స్తంభం ? భవిష్యత్తు కై యువత ను సిద్ధం చేయడం, ఇక నాలుగో స్తంభం ఏమిటి అంటే, అది సామాన్య మానవుడు పురోగతి చెందేందుకు అంతరిక్ష రంగాన్ని ఒక వనరు లాగా గుర్తించడం అని ప్రధాన మంత్రి వివరించారు. అంతరిక్ష రంగం అనేది 130 కోట్ల దేశ ప్రజల ప్రగతి కి ఒక ప్రధానమైన మాధ్యమం గా ఉంది అని ప్రధాన మంత్రి అభివర్ణించారు. భారతదేశం విషయానికి వస్తే అంతరిక్ష రంగం అంటే సామాన్య ప్రజల కు ఉద్దేశించిన మెరుగైనటువంటి సంధాన సదుపాయాలు, మ్యాపింగ్ సదుపాయాలు, ఇంకా ఇమేజింగ్ సదుపాయాలు అని అర్థమని ఆయన అన్నారు. అంతేకాకుండా, అంతరిక్ష రంగం అంటే.. నవ పారిశ్రామికవేత్తల కు నరకుల ను మరింత వేగవంతంగా చేరవేయడం అని అర్థం. అంతేకాదు, అంతరిక్ష రంగం అనేది మత్స్యకారుల కు మరింత భద్రత, ఇతోధిక ఆదాయాన్ని అందించడం కోసం కూడా; అలాగే, ప్రాకృతిక విపత్తుల ను మరింత మెరుగ్గా ముందుగానే తెలుసుకోవడం కోసం కూడాను అని ఆయన వివరించారు.

స్వయం సమృద్ధియుతమైన భారతదేశం అనే ఉద్యమం కేవలం ఒక దృష్టి కోణమనే కాకుండా, బాగా ఆలోచించిన చక్కని ప్రణాళిక తో కూడిన ఏకీకృత ఆర్థిక వ్యూహం కూడా అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. ఈ వ్యూహం భారతదేశాన్ని భారతదేశం లోని యువత తో పాటు, భారతదేశం లోని నవ పారిశ్రామిక వేత్త ల సామర్థ్యాల ను, నైపుణ్యాల ను పెంపొందింప చేయడం ద్వారా దేశాన్ని ఒక గ్లోబల్ మేన్యుఫాక్చరింగ్ పవర్ హౌస్ గా తీర్చిదిద్దగలదు అని ఆయన అన్నారు. ఈ వ్యూహం భారతదేశాని కి ఉన్న సాంకేతిక విజ్ఞాన పరమైన ప్రావీణ్యాన్ని ఆధారం గా చేసుకొని భారతదేశాన్ని నూతన ఆవిష్కరణల కు లక్షించిన ఒక ప్రపంచ కేంద్రం గా మార్చుతుంది అని ఆయన తెలిపారు. ఈ వ్యూహం ప్రపంచ అభివృద్ధి లో ఒక పెద్ద పాత్ర ను పోషిస్తుంది. ఇది భారతదేశం లోని మానవ వనరుల ప్రతిష్ట ను, భారతదేశం లోని ప్రతిభ ను ప్రపంచం అంతటా ఇనుమడింప చేస్తుంది అని కూడా ఆయన వివరించారు.

ప్రభుత్వ రంగ సంస్థల కు సంబంధించినంతవరకు ఒక స్పష్టమైన విధానం తో ప్రభుత్వం ముందుకు పయనిస్తున్నదని ప్రధాన మంత్రి అన్నారు. ఈ రంగాల లో ప్రభుత్వం ప్రమేయం అక్కర లేనటువంటి చాలా వరకు రంగాల తలుపుల ను విధం గా ప్రైవేటు వాణిజ్య సంస్థల కోసం తెరుస్తోంది అని ప్రధాన మంత్రి అన్నారు. ఎయర్ ఇండియా విషయం లో తీసుకొన్న నిర్ణయం మా వచన బద్ధత ను, మా గంభీరత్వాన్ని సూచిస్తున్నది అని ఆయన అన్నారు.

గడచిన 7 సంవత్సరాల లో లాస్ట్-మైల్ డెలివరీ కి, లీకేజీ లకు తావు ఉండనటువంటి, పారదర్శకమైనటువంటి పాలన కు ఒక సాధనం గా స్పేస్ టెక్నాలజీ ని మలచడం జరిగింది అని ప్రధాన మంత్రి అన్నారు. పేదల కు ఉద్దేశించిన గృహ నిర్మాణం, రహదారులు, ఇంకా మౌలిక సదుపాయల కల్పన ప్రాజెక్టుల లో జియో ట్యాగింగ్ వినియోగాన్ని ఆయన ఈ సందర్భం లో ఉదాహరించారు. అభివృద్ధి పథకాల ను ఉపగ్రహాలు పంపే దృశ్యాల అండతో పర్యవేక్షించడం జరుగుతోంది అని ఆయన అన్నారు. ఫసల్ బీమా యోజన క్లెయిముల ను పరిష్కరించడం లో స్పేస్ టెక్నాలజీ ని ఉపయోగించడం జరుగుతోంది. మత్స్యకారుల కు నావిక్ (ఎన్ఎవిఐసి) సిస్టమ్ తోడ్పడుతోంది. అంతేకాకుండా, ఈ టెక్నాలజీ ద్వారా ప్రాకృతిక విపత్తుల వేళల్లో తగిన కార్యాచరణ ను కూడా చేపట్టడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి తెలిపారు. సాంకేతిక విజ్ఞానాన్ని అందరి అందుబాటు లోకి తీసుకు పోవడానికి ఉన్న ప్రాముఖ్యాన్ని గురించి ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. డిజిటల్ టెక్నాలజీ కి సంబంధించి ఒక ఉదాహరణ ను ఆయన ఇస్తూ, ప్రస్తుతం భారతదేశం అగ్రగామి డిజిటల్ ఇకానమీ ల సరసన స్థానం సంపాదించుకొంది అంటే అందుకు కారణం మనం డేటా కు ఉన్న శక్తి ని నిరుపేద ల చెంత కు సైతం చేర్చగలగడమే అని ఆయన అన్నారు.

యువ నవ పారిశ్రామికవేత్త లు, మరియు స్టార్ట్-అప్ స్ ను గురించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, పరిశ్రమ, యువ నూతన ఆవిష్కర్తలు, స్టార్ట్-అప్ స్ ను ప్రతి ఒక్క స్థాయి లోను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. ఒక బలమైన స్టార్ట్-అప్ ఇకోసిస్టమ్ ను అభివృద్ధి పరచాలి అంటే అందుకు ఒక ప్లాట్ ఫార్మ్ అప్రోచ్ ఎంతైనా ముఖ్యం అని ఆయన వివరించారు. "ఈ ప్లాట్ ఫార్మ్ సిస్టమ్ అనేది ఏమిటి అంటే దీనిలో భాగం గా ప్రభుత్వం, ఓపెన్-యాక్సెస్ పబ్లిక్ కంట్రోల్డ్ ప్లాట్ ఫార్మ్ లను నిర్మిస్తుంది, ఆ ప్లాట్ ఫార్మ్ స్ ను పరిశ్రమ కు, వాణిజ్య సంస్థల కు అందుబాటు లోకి తీసుకు పోతుంది అంటూ ఆయన విడమరచి చెప్పారు. ఈ మౌలిక ప్లాట్ ఫార్మ్ ఆధారం గా నవ పారిశ్రామిక వేత్త లు నూతన పరిష్కార మార్గాల ను సిద్ధం చేస్తారు" అని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి దీనిని ఒక ఉదాహరణ ద్వారా పూసగుచ్చినట్లు వివరించారు. యుపిఐ ప్లాట్ ఫార్మ్ ఒక బలమైన ఫిన్ టెక్ నెట్ వర్క్ కు ప్రాతిపదిక అయింది అని ఆయన అన్నారు. ఈ తరహా ప్లాట్ ఫార్మ్ లను అంతరిక్ష రంగం లో, జియోస్పేశల్ రంగం లో, ఇంకా వివిధ రంగాల లో డ్రోన్ లను వినియోగించేటట్లుగా ప్రోత్సహించడం జరుగుతోంది అని ఆయన అన్నారు.

సభికులు ఈ రోజు న అందించే సూచనలు, సలహాల ద్వారాను, ఈ రంగం తో సంబంధం గల వర్గాల క్రియాశీల చొరవ ద్వారాను అతి త్వరలోనే ఒక ఉత్తమమైన స్పేస్ కామ్ పాలిసీ తో పాటు రివోట్ సెన్సింగ్ పాలిసీ కూడా రూపుదాల్చుతాయన్న ఆశాభావాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

20 వ శతాబ్దం లో అంతరిక్షాన్ని మరియు అంతరిక్ష సంబంధి రంగాన్ని పరిపాలించడానికి జరిగిన ప్రయత్నాలు ఏ విధం గా ప్రపంచం లోని దేశాల ను విభజించిందీ ప్రధాన మంత్రి తన ప్రసంగం లో ప్రస్తావించారు. ఇప్పుడు ఈ 21 వ శతాబ్దం లో, ప్రపంచాన్ని కలుపుతూ ఒక్కటి గా చేయడం లో అంతరిక్షం ఒక ముఖ్య పాత్ర ను పోషించేటట్లు గా భారతదేశం చూడవలసివుంది అని ఆయన చెప్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

## హైకోర్టు సీజేగా జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ ప్రమాణస్వీకారం



హైదరాబాద్ , అక్టోబర్ 11: హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్.. జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జస్టిస్ సతీష్‌చంద్ర ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ఆయనకు గవర్నర్, సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సతీశ్‌చంద్రశర్మ నియామకానికి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదముద్ర వేసిన విషయం విదితమే. దీంతో శనివారం కేంద్ర న్యాయశాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది.

బంగారు పతకాల విజేత జస్టిస్ శర్మ

జస్టిస్ సతీశ్‌చంద్రశర్మ మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో 1961 నవంబర్ 30న జన్మించారు. వ్యవసాయరంగ నిపుణుడిగా పేరొందిన ఆయన తండ్రి బీఎన్ శర్మ భర్కతుల్లా విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్‌గా, తల్లి శాంతిశర్మ జిల్లా విద్యాశాఖాధికారిగా పనిచేశారు. జబల్‌పూర్‌లో ఇంటర్, సాగర్‌లోని హరిసింగ్‌గౌర్ యూనివర్సిటీలో బీఎస్సీ చేశారు. మూడు సబ్జెక్టుల్లో డిస్టింక్షన్ సాధించి, నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్ పొందారు. అదే విశ్వవిద్యాలయం నుంచి 1984లో ఎల్‌ఎల్‌బీ పూర్తిచేయడంతోపాటు మూడు బంగారు పతకాలు సాధించారు. 1984 సెప్టెంబర్ 1న న్యాయవాదిగా పేరు నమోదుచేసుకొన్న ఆయన 2003లో మధ్యప్రదేశ్ హైకోర్టు నుంచి సీనియర్ న్యాయవాది హోదాను పొందారు. 42 ఏండ్ల వయస్సులోనే ఆయన ఈ హోదా సాధించడం విశేషం. 2004లో కేంద్ర ప్రభుత్వ సీనియర్ ప్యానల్ కౌన్సిల్‌గా నియమితులయ్యారు. 2008లో మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా, 2010 శాశ్వత న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. జనవరి 4న కర్ణాటక న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. గత ఆగస్టు 31నుంచి కర్ణాటక హైకోర్టులో తాత్కాలిక సీజేగా వ్యవహరిస్తున్నారు.

# 'మోదీ సర్కార్ నిర్వాకంతోనే విద్యుత్ సంక్షోభం'

న్యూఢిల్లీ, అక్టోబర్ 11:బొగ్గు కొరతతో దేశ రాజధానిలో విద్యుత్ సంక్షోభం తీవ్రతరమైందని ఈ పరిస్థితికి కేంద్ర ప్రభుత్వ తీరే కారణమని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. బొగ్గు కొరతతో విద్యుత్ సమస్య వాటిల్లడంపై పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రానికి లేఖ రాశారని తెలిపారు. విద్యుత్ ప్లాంట్లలో బొగ్గు కొరతతో అవి పూర్తి సామర్థ్యంతో పనిచేయడం లేదని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

మరోవైపు బొగ్గు సంక్షోభం మోదీ సర్కార్ అసమర్థతేనని కాంగ్రెస్ పార్టీ కేంద్రాన్ని టార్గెట్ చేసింది. బొగ్గు కొరత మోదీ తప్పిదమని, విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు సరఫరాలు అనూహ్యంగా నిలిచిపోయాయని కాంగ్రెస్ ప్రతినిధి రణ్‌దీప్ సుర్జీవాలా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంక్షోభం సాకుగా ఓ ప్రైవేట్ కంపెనీ సొమ్ము చేసుకుంటోందా.? ఈ విషయాన్ని ఎవరు నిగ్గుతేల్చుతారు? అంటూ కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేష్ ప్రశ్నించారు.

# కోవిడ్ వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి కావాలి! -జిల్లా కలెక్టర్ హనుమంతరావు.



సంగారెడ్డి, అక్టోబర్ 11(నేటినిజం ప్రతినిధి) జిల్లాలో కోవిడ్ వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తయ్యేలా అధికారులు ,ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు.

కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ పురోగతి, వేగవంతం చేయడంపై సోమవారం వైద్యాధికారులు, సంబంధిత అనుబంధ శాఖల అధికారులు,మున్సిపల్ చైర్మన్ లు, కమిషనర్లు, జెడ్ పి టి సి లు, ఎంపిటిసిలు, సర్పంచ్లు,ఆర్ డి ఓ లు, ఎంపీడీవోలు,ఎంపీపీ లతో కలెక్టర్ టెలికాన్ఫరెన్సు నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

జిల్లాలో 18 ఏళ్ళు పైబడిన వారందరికీ కోవిడ్ టీకా వేయాలన్నారు. జిల్లా ప్రజలు ఆరోగ్యంగా, సురక్షితంగా ఉండాలంటే వ్యాక్సిన్ వేసుకోవడం ఒక్కటే మార్గమని ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అధికారులు,ఆయా ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

సర్పంచ్ లు, మున్సిపల్ చైర్మన్లు, కమిషనర్లు, సంబంధిత అధికారులు ప్రతి వార్డ్,గ్రామం, మున్సిపాలిటి లలో వారం లోగా వంద శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేయడానికి ప్రణాళిక చేసుకోవాలన్నారు. జిల్లాలో వ్యాక్సిన్ కు కొరత లేదని, అవసరమైనంత అందుబాటులో ఉందన్నారు. అర్హులందరూ వ్యాక్సిన్ వేసుకునేలా చైతన్య పరచాలని, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. వ్యాక్సినేషన్ లో వెనుకబడి ఉన్న గ్రామాలను గుర్తించి ఆయా ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

మున్సిపాలిటీల పరిధిలో సుమారు 92 శాతం వాక్సినేషన్ ఇవ్వడం పూర్తయి ందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కొంతమేర వెనుకబడి ఉందన్నారు.గ్రామీణ ప్రాంతంలో వంద శాతం వ్యాక్సినేషన్ ఇవ్వడం పై ప్రత్యేక దృష్టి సారించాలని డి పి ఓ, డి ఆర్ డి ఓ లకు సూచించారు. గ్రామంలో ప్రజాప్రతినిధుల సహకారంతో అర్హులందరూ వ్యాక్సిన్ తీసుకునే విధంగా చూడాలన్నారు.

ఆయా అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించే రాదన్నారు. దసరా బతుకమ్మ పండుగకు వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్రామస్తులు గ్రామాలకు చేరుకుంటారని,డ్రైవ్ గా అర్హులందరికీ వ్యాక్సిన్ వేయాలని సూచించారు.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజర్షి షా వ్యాక్సినేషన్ ప్రక్రియ వేగవంతానికి పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ సూచంచారు.

గ్రామాల్లో ఉన్న మహిళా సంఘాల మహిళల ద్వారా వ్యాక్సిన్ తీసుకోని వారిని గుర్తించి, వ్యాక్సినేషన్ కేంద్రాలకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని డి ఆర్ డి ఓ కు సూచించారు.

టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రాజర్షి షాప్, గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు ,జిల్లా వైద్యరోగ్యశాఖ అధికారి దా. గాయత్రి దేవి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డి పి ఓ సురేష్ మోహన్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. శశాంక్, మెడికల్ ఆఫీసర్స్, మున్సిపల్ కమిషనర్లు ,చైర్మన్లు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎంపీడీవోలు, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఎంపీపీలు, జెడ్ పి టి సి లు, ఎంపిటిసిలు ,సర్పంచ్లు, తదితరులు పాల్గొన్నారు.

# దాదాపు అన్ని రాష్ట్ర రాజధానుల్లో సెంచరీ దాటిన పెట్రోల్



న్యూఢిల్లీ, అక్టోబర్ 11: దాదాపు అన్ని రాష్ట్ర రాజధానుల్లో లీటర్ పెట్రోల్ ధర సెంచరీ దాటింది. కేంద్ర చమురు సంస్థలు వరుసగా ఏడో రోజు సోమవారం కూడా ఇంధన ధరలు పెంచాయి.

అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ ముడి చమురు ధర 83.59 డాలర్లకు చేరుకున్నది. దీంతో సోమవారం ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, తమిళనాడు, పంజాబ్, బీహార్ రాష్ట్రాలు జమ్ముకశ్మీర్, లడఖ్ కేంద్రపాలిత ప్రాంత రాజధానుల్లో సోమవారం ఉదయం పెట్రోల్ లీటర్ ధర రూ.100 దాటింది.

## ముంబైలో పెట్రోల్ కాస్ట్‌లీ

ముంబైలో లీటర్ పెట్రోల్ ధర రూ.110.41కాగా, లీటర్ డీజిల్ ధర రూ.101.03లకు చేరుకున్నది. ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర 30 పైసలు పెరిగి రూ.104.44లకు చేరుకోగా, లీటర్ డీజిల్ ధర 35 పైసలు పెరిగి రూ.93.17 వద్ద స్థిరపడింది. కోల్‌కతాలో లీటర్ పెట్రోల్ రూ.105,బెంగళూరులో రూ.108.08, చెన్నైలో రూ.101.79 పలుకుతోంది.

ఆయా రాష్ట్రాల్లోని నగరాల్లో స్థానిక వ్యాట్ చార్జీలు వేర్వేరుగా ఉండటంతో పెట్రోల్, డీజిల్ ధరల్లో తేడాలు ఉన్నాయి. పెట్రోల్, డీజిల్‌లపై రవాణా చార్జీలు, స్థానిక పనులు, వ్యాట్ ఆధారంగా పెంచుతారు. ఈ నెలలో పెట్రోల్ ధరలు పెరగడం 11వ సారి. సెప్టెంబర్ 24నుంచి 14వ సారి.

భారత్ పెట్రోలియం కార్పొరేషన్ (బీపీసీఎల్) ప్రకారం లీటర్ పెట్రోల్ ధర రూ.41, పెట్రోల్ పంపు డీలర్‌కు రూ. 3.79తో దాని ధర రూ.44. సెంట్రల్ చార్జీలు రూ.32.9 కాగా, రాష్ట్ర పన్నులు రూ.20 విధిస్తున్నారు.

పెట్రోల్‌పై కేంద్రం రూ.32.9, రాష్ట్ర పన్నులు లీటర్‌కు రూ.20 ఉంటాయి. లీటర్ పెట్రోల్‌పై ఎక్సైజ్ డ్యూటీ, వ్యాట్, కమిషన్ కలుపుకుంటే వాస్తవంగా పెట్రోల్ ధర రెట్టింపుకు పైగా ఉంటుంది.

పెట్రోల్‌పై పన్నులు 58 శాతం, డీజిల్‌పై 52 శాతం పన్నులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేస్తున్నాయి.

# మానసిక అనారోగ్యం కూడా మధుమేహంలా ప్రాణాంతకమే!





న్యూఢిల్లీ, అక్టోబర్ 11:ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఈ రోజు బెంగళూరులోని జాతీయ మానసిక ఆరోగ్య, నాడీ శాస్త్ర అధ్యయన సంస్థ (నిమ్హాన్స్)లో జరిగిన కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రి డాక్టర్ మన్.సుఖ్ మాండవీయ అధ్యక్షత వహించారు. కర్ణాటక ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రి డాక్టర్ కె. సుధాకర్, బెంగళూరు సెంట్రల్ లోక్ సభ సభ్యుడు పి. చిక్కముని, జాతీయ ఆరోగ్య కార్యక్రమం మిషన్ డైరెక్టర్, ఆరోగ్య మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి వికాస్ శీల్ కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి డాక్టర్ మన్.సుఖ్ మాండవీయ మాట్లాడుతూ,..మధుమేహం లాగానే, మానసిక అనారోగ్యం కూడా ప్రాణాంతకమైన ప్రమాదకారి అని, చాపకింద నీరులా మనకు తెలియకుండా మరణానికి కారణమవుతుందని అన్నారు. "మధుమేహం అనేది నిర్ధారణ కాకపోవడం వల్లనే అది తరచుగా ప్రాణాంతకంగా మారుతుంది. చికిత్స చేయించుకోవడానికి సంశయంతోపాటు, కొన్ని అపోహలవల్ల మానసిక అనారోగ్యం ప్రాణహాని కలిగిస్తుంది." అని ఆయన అన్నారు. ఇటీవల మానసిక అనారోగ్యం కేసులు పెరగడానికి జనం జీవనశైలిలో మార్పులు, కుటుంబ వ్యవస్థలో తేడాలే ప్రధానమైన కారణాలని కేంద్రమంత్రి అన్నారు. "మానసిక రోగుల చికిత్స విషయంలో ఆసుపత్రి అనేది చివరి యత్నం మాత్రమే. తమతోటి కుటుంబ సభ్యుల్లో నిరాశా నిస్పృహలను గుర్తించడానికి మొదట సదరు కుటుంబంలోని సహచరులకే అవకాశం ఉంటుంది. పరిస్థితి విషమించకముందే వారు తమవారి సహాయం కోరవచ్చు. అలాగే, ఉపాధ్యాయులు కూడా తమ విద్యార్థుల ప్రవర్తనలో ఎలాంటి మార్పు కనిపించినా వెంటనే పరిష్కారం కనుగొనేందుకు అవకాశం ఉంటుంది. ఇలాంటి చర్యలతో సమస్యను మొగ్గదశలోనే తుంచేయడానికి వీలుంటుంది." అని మాండవీయ అన్నారు.

ఈ విషయంలో ప్రభుత్వం, సమాజం సమన్వయంతో పనిచేయవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. మానసిక ఆరోగ్య సమస్యలపై మరెంతో పరిశోధన జరగాల్సి ఉందని, ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళిక రూపకల్పన కూడా ఈ పరిశోధనపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. మానసిక ఆరోగ్య సమస్యలపై అధ్యయనానికి నిమ్హాన్స్ వంటి ప్రముఖ సంస్థలు 1936లోనే దేశంలోకి రంగప్రవేశం చేశాయని అన్నారు. దేశంలో మానసిక ఆరోగ్య రక్షణకోసం పనిచేసే వైద్యులకు కొరత నెలకొందని, కేవలం మార్కుల ప్రాతిపదికగా సాగే విద్యాబోధన దేశానికి ఏ మాత్రం ఉపయోగపడదబోదని మంత్రి అన్నారు. ఈ పరిస్థితుల్లో మానసిక ఆరోగ్య సమస్యలకు సంబంధించిన కేసులను విద్యార్థులు కూడా చేపట్టాలని, చికిత్స అవసరమైన రోగులకు వారు తమవంతు సహాయం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు.కర్ణాటక ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రి డాక్టర్ కె. సుధాకర్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ,..మనకు మన ప్రాచీనులు అందించిన యోగా, ప్రాణాయామం అన్న కానుకలను వినియోగించుకోవడం ద్వారా, వర్ధమాన ప్రపంచంలో నెలకొన్న మానసిక ఒత్తిడిని జయించవచ్చని అన్నారు. "ఉదయం పూట వ్యాయామాన్ని, నడకను సాధన చేసినా,. నరాలను ఉత్తేజపరిచే ఎండోమార్ఫిన్ అనే హార్మోన్.ను పెంచుకోవచ్చు" అని ఆయన అన్నారు. కోవిడ్-19 వైరస్ మహమ్మారి వ్యాప్తి సమయంలో కర్ణాటక ఆరోగ్య పరిపాలనా యంత్రాంగం చేసిన అద్భుతమైన కృషిని గురించి ఆయన ప్రస్తావించారు. తమ రాష్ట్రంలో 24లక్షల మంది కోవిడ్ రోగులకు నిమ్హాన్స్ సంస్థ ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించినట్టు డాక్టర్ సుధాకర్ చెప్పారు.

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం అనంతరం ఆదివారం మధ్యాహ్నం, నిమ్హాన్స్ 25వ స్నాతకోత్సవం జరిగింది. కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ ఎస్. బొమ్మై కూడా స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. బెంగళూరు సౌత్ నియోజకవర్గం లోక్.సభ సభ్యుడు తేజస్వీ సూర్య, తదితర ప్రముఖులు స్నాతకోత్సవానికి హాజరయ్యారు.

సంస్థలో ఉత్తీర్ణులై పట్టాలు పొందిన విద్యార్థులను ఉద్దేశించి కేంద్రమంత్రి డాక్టర్ మాండవీయ ప్రసంగించారు. "పోలీసు బ్యూరో లెక్కల ప్రకారం దాదాపు లక్షా 36వేల మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఏదో ఒక మానసిక ఆరోగ్య సమస్యతోనే వారు ప్రాణాలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో మనం ఆరోగ్యకరమైన జాతిని నిర్మించాల్సిన అవసరం ఉంది. ఆరోగ్యకరమైన జాతి మాత్రమే ఆదర్శవంతమైన జాతిగా అభివృద్ధి సాధించగలుగుతుంది. మన గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కల కూడా అదే." అని ఆయన అన్నారు. కోవిడ్ కష్టకాలంలో ఎంతో అంకితభావంతో సేవవలందించిన వైద్యులను, పారా మెడికల్ సిబ్బందిని, యువతను ఆయన అభినందించారు.

కోర్సును పూర్తిచేసి పట్టాలు పొందిన విద్యార్థులందరినీ కర్ణాటక ముఖ్యమంత్రి బొమ్మై అభినందించారు. వైద్యుడు అనేవాడు తన రోగికి చికిత్స అందించే వ్యక్తి మాత్రమే కాదు. సమాజాన్ని అనారోగ్యాలనుంచి కాపాడేందుకు తగిన పునాదివేసే వ్యక్తి అని ఆయన అన్నారు.

నిమ్హాన్స్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ప్రతిమా మూర్తి, కేంద్ర ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వ శాఖకు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన సీనియర్ అధికారులు, నిమ్హాన్స అధికారులు, సిబ్బంది స్నాతకోత్సవ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

# నవ భారత నిర్మాణంలో నేటి డాక్టర్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుంది- మంత్రి శ్రీ మన్సుఖ్ మాండవీయ

న్యూఢిల్లీ, అక్టోబర్ 11:బెంగళూరులోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ ఉ న్యూరో సైన్సెస్ (నిమ్‌హాన్స్) 25 వ స్నాతకోత్సవం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ మన్సుఖ్ మాండవీయ అధ్యక్షతన ఈ రోజు ఘనంగా జరిగింది. కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బి. ఎస్. బొమ్మాయి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్నాతకోత్సవంలో 227 మంది పోస్టు గ్రాడ్యుయేట్లు వివిధ డిగ్రీలు, సర్టిఫికెట్లను స్వీకరించారు. ప్రతిభ కనబరచిన 13 మందికి పతకాలను ప్రధానం చేశారు. తన స్నాతకోత్సవ ఉపన్యాసంలో శ్రీ మాండవీయ డాక్టర్లు అంకిత భావంతో పనిచేసి రోగులకు మెరుగైన సేవలను అందించాలని అన్నారు. నవ భారత నిర్మాణంలో డాక్టర్లు కీలక పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపు ఇచ్చారు.

రజతోత్సవ వేడుకల సందర్భంగా నిమ్హాన్స్‌లో నూతనంగా కల్పించిన వివిధ సౌకర్యాలను కేంద్ర ప్రారంభించారు. ప్రపంచంలోనే అత్యంత అధునాతన మరియు ఖచ్చితమైన క్రేనియల్ రేడియో సర్జరీ , గామా నైఫ్ ఐకాన్ లను మంత్రి జాతికి అంకితం చేశారు. సాంప్రదాయ భారతీయ ఆరోగ్య సంరక్షణ విధానాన్ని ఆధునిక బయో మెడిసిన్ తో మిళితం చేసి వైద్యం అందించే డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్, నర్సుల హాస్టల్ లను మంత్రి ప్రారంభించారు.

ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నిమ్‌హాన్స్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానసిక ఆరోగ్యంపై ఏర్పాటు చేసినఎగ్జిబిషన్‌ను ఆయనసందర్శించారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మాట్లాడిన మంత్రి మానసిక ఆరోగ్యంపై సామాజిక అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మానసిక ఆరోగ్య సమస్యలను నివారించి,చికిత్స అందించవచ్చునని ఆయన అన్నారు. కేంద్రమంత్రి నిమ్హాన్స్‌లో 'పొగాకు మానేయండి, హీరోగా ఉండండి' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు బెంగుళూరులో 90 పడకల మాడ్యులర్ కోవిడ్ ఫీల్డ్ హాస్పిటల్‌ను కేంద్ర ఆరోగ్య,, కుటుంబ సంక్షేమ, రసాయన , ఎరువుల శాఖ మంత్రి శ్రీ మన్సుఖ్ మాండవీయ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ బిఎస్ బొమ్మై మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. సుధాకర్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. 90 పడకల మాడ్యులర్ కోవిడ్ ఫీల్డ్ హాస్పిటల్ టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, నోకియా, స్వస్తి, వియాట్రిస్ సంస్థలు సామజిక భాధ్యత కార్యక్రమం కింద అందించిన నిధులతో 26 రోజుల రికార్డు సమయంలో రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర ఆరోగ్య మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో అమలు జరుగుతున్న టీకా కార్యక్రమం లక్ష్యాల మేరకు అమలు జరుగుతున్నదని అభినందించారు. సిఎస్ఆర్ నిధులను సమకూర్చిన సంస్థల ప్రతినిధులను సన్మానించారు.కేంద్ర ఆరోగ్య మంత్రి కర్ణాటకలో ప్రధాన మంత్రి భారతీయ జనౌషధి పరియోజన నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్‌లకు ఉచిత ప్రథమ చికిత్స వస్తు సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పిఎమ్‌బిజెపి దేశవ్యాప్తంగా 8,300 మించి ఔషధ కేంద్రాలను నెలకొల్పి అందరికీ సరసమైన ధరలకు నాణ్యమైన ఔషధాలను అందిస్తున్నదని అన్నారు. దేశంలో జనరిక్ ఔషదాల వినియోగం దేశంలో 2% నుంచి 10% కి పెరిగిందని అన్నారు.

# ఈశాన్య ప్రాంతంలో వేగంగా సాగుతున్న రైల్వే విద్యుదీకరణ పనులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 11:దేశంలో బ్రాడ్ గేజ్ రైల్వే మార్గాన్ని 2023-24 నాటికి పూర్తిగా విద్యుదీకరణ చేయాలన్న లక్ష్యంతో భారతీయ రైల్వే ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నది. దీనివల్ల ఇంధన విని యోగ సామర్థ్యం మెరుగుపడి ఉత్పాదకత ఎక్కువ అవడమే కాకుండా విలువైన విదేశీ మారక ద్రవ్యం ఆదా అవుతుంది.

దేశంలో అమలు జరుగుతున్న ప్రణాళికలో భాగంగా ఈశాన్య ఫ్రాంటియర్ రైల్వే పరిధిలో 649 రూట్ కిలోమీటర్లు / కతిహార్ నుంచి గువహతి వరకు 1294 టన్ను కిలోమీటర్ల మేర విద్యుదీకరణ పనులను పూర్తి చేసింది. దీనితో దేశంలోని ముఖ్యమైన నగరాల నుంచి గువహతికి వేగంగా సులువుగా చేరడానికి రైలు సౌకర్యం అందుబాటులోకి వస్తుంది. గ్రీన్ ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా రాజధానికి రవాణా సౌకర్యం కల్పించడానికి ఈశాన్య ఫ్రాంటియర్ రైల్వే చేస్తున్న ప్రయత్నాలలో ఇది ఒకటి.

ఈశాన్య ఫ్రాంటియర్ రైల్వే లోని 107 రూట్ కిలోమీటర్/ 273 టన్ను కిలోమీటర్ల పరిధిలో పూర్తి అయిన విద్యుదీకరణ పనులను కమిషన్ అఫ్ రైల్వే సేఫ్టీ అక్టోబర్ ఏడవ తేదీ నుంచి తొమ్మిదవ తేదీ వరకు తనిఖీ చేసింది. పనులు విజయవంతంగా పూర్తి అయినట్టు ప్రకటించింది. ఈ మార్గంలో ఎక్కువ వేగంతో ప్రయాణించే ప్రయాణీకుల రైళ్లను, ఎక్కువ బరువు కలిగి ఉన్న సరకుల రైళ్లను నడపడానికి అనుమతి ఇచ్చింది.

విద్యుదీకరణతో హై స్పీడ్ డీజిల్ ఆయిల్ పై చేస్తున్న ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. గువాహటి వరకు పూర్తి అయిన విద్యుదీకరణ వల్ల డీజిల్ పై చేస్తున్న ఖర్చు ఏడాదికి 300 కోట్ల రూపాయల వరకు తగ్గుతుంది. డీజిల్ వినియోగం నెలకు సరాసరిన 3400 కిలో లీటర్ల వరకు తగ్గుతుంది. గ్రీన్ రవాణా ఎక్కువ అవుతుంది. అంతరాయం లేకుండా జరిగే రైళ్ల కదలికల మూలంగా న్యూ జల్‌పైగురి, న్యూ కూచ్‌బెహార్ వద్ద పట్టాలను మార్చవలసిన అవసరం ఇకపై ఉండదు. దీనితో రైళ్ల వేగం పెరుగుతుంది. దీనితో కతిహార్/మాల్దా ల మధ్య రైళ్లు వేగంగా పరుగులు తీస్తాయి. రెండు ప్రాంతాల మధ్య ప్రయాణ కాలం రెండు గంటల వరకు తగ్గుతుంది. సామర్థ్యం 10 నుచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉండడంతో ఈశాన్య ఫ్రాంటియర్ రైల్వే లో రైళ్ల సంఖ్య కూడా పెరుగుతుంది.

విద్యుదీకరణ వల్ల భారీ వస్తువుల రైళ్లను అధిక వేగంతో నడపవచ్చు. ఈశాన్య ఫ్రాంటియర్ రైల్వే లో రైలు మార్గాలు ఎత్తుపల్లాలు, వంపులు, వంతెనలతో సంక్లిష్టంగా ఉంటాయి. ఉంది. ఎలక్ట్రిక్ ఇంజిన్లు ఈ సెక్షన్ లో సులువుగా, వేగంగా నడవగలుగుతాయి. దీనితో అధిక అశ్వ శక్తి గల డీజిల్ లోకోల అవసరాన్ని తొలగిస్తుంది. మణిపూర్, మిజోరాం, మేఘాలయ, నాగాలాండ్ మరియు సిక్కిం వంటి ఈశాన్య రాష్ట్రాలకు అదనంగా రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లను ప్రవేశపెట్టడానికి వీలవుతుంది. విద్యుదీకరణతో ఈ సెక్షన్ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. పవర్ కార్ల నిర్వహణ కోసం వినియోగిస్తున్న ఇంధనం పెద్ద మొత్తంలో ఆదా అవుతుంది (విద్యుదీకరించిన మార్గంలోనే సుమారు రూ. 10 కోట్లు). కామాఖ్యా జంక్షన్/ గువాహటి ల మధ్య 15 జతల ప్రస్తుత రైళ్లు నడుస్తున్నాయి. వీటిలో ఒక పవర్ కార్‌ను తొలగించడం ద్వారా అదనపు ప్యాసింజర్ కోచ్‌తో నడపవచ్చు. దీనివల్ల ప్రయాణీకుల సంఖ్య మెరుగుపడుతుంది. విద్యుద్దీకరణ మెరుగైన నిర్వహణకు దారితీస్తుంది, వేగంగా తక్కువ సమయంలో ప్రయాణాన్ని పూర్తి చేసే రైళ్ల నిర్వహణపై ఎక్కువ సమయాన్ని కేటాయించి వీటి నిర్వహణను మెరుగుపరచడానికి వీలవుతుంది.

# రైతులు, పేదలు సీఎం కేసీఆర్‌కు రెండు కండ్లు : మంత్రి వేముల



నిజామాబాద్, అక్టోబర్ 11:రైతులు,పేదలు సీఎం కేసీఆర్‌కు రెండు కండ్లలాంటి వారని రోడ్లు-భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. వేల్పూర్ మండల కేంద్రంలో సోమవారం మంత్రి పర్యటించారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

పనులు నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను అదేశించి పలు సూచనలుచేశారు.

అనంతరం మంత్రి నివాసంలో వివిధ మండలాలకు చెందిన కుల సంఘ భవనాలకు ఆయా కుల సంఘ సభ్యులకు మంత్రి కోటి 80 లక్షల వ్యయంతో నిర్మించే భవనాల కోసం ప్రొసీడింగ్ కాపీలు అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్ణాలు సంతోషంగా జీవించాలన్నదే ఆయన అభిమతమన్నారు. వ్యక్తి కేంద్రంగా మానవీయ కోణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సాగుతుందని చెప్పారు.

పరిణితి లేని రాజకీయ నాయకులు కేసీఆర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అభివృద్ధిలో తమతో పోటీ పడాలని ప్రతిపక్ష నాయకులకు సవాల్ విసిరారు. బీజేపీ నాయకుల తీరు మార్చు కోవాలని సూచించారు. అలాగే ఎమ్మెల్సీలు రాజేశ్వరరావు, వి.జి గౌడ్ సహకారానికి మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

# 11 లక్షల విలువైన వైకుంఠ రథం ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజర్షి షాకు అందజేసిన వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ



సంగారెడ్డి, అక్టోబర్ 11(నేటినిజం ప్రతినిధి) వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 11 లక్షల విలువైన వైకుంఠ రథం ను సోమవారం కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజర్షి షా కు అందజేశారు . అట్టి వైకుంఠ రథం వాహనాన్ని సంగారెడ్డి మున్సిపాలిటీకి ఆయన అందించారు. ఈ సందర్భంగా రాజర్షి మాట్లాడుతూ

ప్రతి మనిషి చనిపోయిన తర్వాత అంతిమ యాత్ర గౌరవంగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వాసవి మా ఇళ్లు స్వచ్ఛంద సంస్థ ఎన్నో మంచి కార్యక్రమాలను చేస్తుందని, ప్రజలకు వివిధ రకాల సేవలు అందిస్తున్న వాసవి మా ఇల్లు సంస్థ ప్రతినిధులను ఆయన అభినందించారు.

ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బి .చంద్రశేఖర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, మా ఇల్లు వ్యవస్థాపక అధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ గుప్తా, సంస్థ కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.15 లక్షల విలువగల వైకుంఠ రథం వాహనాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజర్షి షాకు అందజేసిన అరబిందో ఫార్మా ఫౌండేషన్





సంగారెడ్డి, అక్టోబర్ 11 (నేటినిజం ప్రతినిధి)అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద రూ.15 లక్షల విలువగల వైకుంఠ రథం వాహనాన్ని సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజర్షి షా సమక్షంలో జోగిపేట- ఆందోల్ మున్సిపల్ కమిషనర్ కు అందించారు.

ఈ కార్యక్రమంలో అందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ శ్రీమతి నిర్మల, ఉప కార్మిక కమిషనర్ రవీందర్ రెడ్డి, అరబిందో ఫార్మా ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ ఉపఎన్నిక: 18 మంది నామినేషన్లు తిరస్కరణ

హుజురాబాద్,అక్టోబర్ 11:హుజూరాబాద్ ఉపఎన్నిక దగ్గర పడుతోంది. ఇప్పటికే పలువురు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన పార్టీల నుంచే కాకుండా ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. ఈనెల 8 వరకే నామినేషన్ల గడువు ముగిసింది. దాదాపు 61 మంది 92 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ముందు జాగ్రత్తగా కొంతమంది రెండు రెండు సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ల స్క్రూటినీ సందర్భంగా అధికారులు ప్రతి నామినేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు వచ్చిన నామినేషన్లను మాత్రమే గుర్తించారు. సక్రమంగా లేని నామినేషన్లను రిజెక్ట్ చేయనున్నారు.

ప్రస్తుతం అధికారులు 61 నామినేషన్లలో 18 నామినేషన్లను రిజెక్ట్ చేశారు. దీంతో హుజూరాబాద్ బైపోల్ బరిలో 43 మంది ఉన్నారు. ఈనెల 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఈ సమయంలోగా ఎంత మంది తమ నామినేషన్లను ఉపసంహరించుకుంటారో అదే రోజు తెలియనుంది. హుజూరాబాద్ ఉపఎన్నిక పోరులో చివరకు ఎంతమంది నిలబడతారో ఈనెల 13వ తేదీ సాయంత్రానికి స్పష్టత రానుంది.



భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ ప్రభుత్వం సౌజన్యంతో
సింహప్రసాద్ సాహిత్య సమితి నిర్వహణలో
డాక్టర్ వేదగిరి రాంబాబు పురస్కారాల ప్రదానోత్సవం
'మా కథలు 2020' 'దాడి' 'వెన్నెల గొడుగు' పుస్తకాల ఆవిష్కరణ
14 అక్టోబర్, 2021, గురువారం ఉదయం 10-00 గం॥లకు
రవీంద్రభారతి, సమావేశ మందిరంలో
పురస్కార గ్రహీతలు
డాక్టర్ వేదగిరి రాంబాబు బాలసాహిత్య పురస్కారం - 2021
ముంజులూరి కృష్ణకుమారి, (విజయవాడ)
డాక్టర్ వేదగిరి రాంబాబు కథానిక పురస్కారం - 2021
రాచమళ్ళ ఉపేందర్ (ఖమ్మం)
ముఖ్య అతిథి, 'మా కథలు 2020' ఆవిష్కర్త
డాక్టర్ కె.వి. రమణాచారి గారు, ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్)
తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు.
సభాధ్యక్షులు, 'దాడి' ఆవిష్కర్త
శ్రీ విహారి, ప్రఖ్యాత కవి, రచయిత, విమర్శకులు
ఆత్మీయ అతిథి, 'వెన్నెల గొడుగు' ఆవిష్కర్త
శ్రీ సుధామ, ప్రముఖ సాహితీ వేత్త, చిత్రకారులు
అందరికీ ఇదే మా ఆహ్వానం
సింహప్రసాద్ సాహిత్య సమితి, హైదరాబాద్
9849061668

# కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించిన ఏ.స్వాతి ప్రియ




నిర్మల్, అక్టోబర్ 11 (నేటినిజం ప్రతినిధి): ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడెమి కరాటే ఇన్స్ట్రక్టర్ కొమురవెల్లి భూమేశ్ ఆధ్వర్యంలో గత ఆరు సంవత్సరాలు గా కరాటే శిక్షణ పొందిన ఏ.స్వాతి ప్రియ కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించింది. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్ లో ఒకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడెమి డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ ,చీఫ్ ఎగ్జామినేర్ షిహాన్ కె. వసంత్ కుమార్× నిర్వహించిన ×బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో×ఏ.స్వాతి ప్రియ ఉత్తమ ప్రతిభ కనబర్చి బ్లాక్ బెల్ట్ సాధించింది×.ప్రతిభ కనబర్చిన విద్యార్థిని ఏ.స్వాతి ప్రియ కు ఎగ్జామినేర్ షిహాన్ కె .వసంత్ కుమార్ బ్లాక్ బెల్ట్ మరియు సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిత్యజీవితంలో శారీరక, మానసిక దృఢత్వం కోసం కరాటేఅత్యంతఉపయోగకరమని అన్నారు. అదేవిధంగా నేటి సమాజంలో పరిస్థితుల దృష్ట్యా ఆత్మరక్షణ విద్య కరాటేను ప్రతి పౌరుడు విధిగా నేర్చుకోవాలిసూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ ఆనంద్ కుమార్,చీఫ్ ఇన్స్ట్రక్టర్,సీనియర్ జర్నలిస్టు ఎం.ఏ.మన్నాన్, (వేములవాడ ) ఇన్స్ట్రక్టర్స్ పి.శ్రీనివాస్ ,బి.ప్రవీణ్ ,మానస,డా.వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ సి. బి.అనిల్ కుమార్ ,శరత్ తదితరులు పాల్గొన్నారు.

# యూపీలో ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ నేతల మౌన దీక్ష

లక్నో, అక్టోబర్ 11:: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, ఇతర పార్టీ నేతలు ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో జీపీవోలోని గాంధీ విగ్రహం వద్ద సోమవారం మౌన దీక్ష చేపట్టారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిశ్రా లఖీంపూర్ ఖేరీ హింసలో నిందితుడిగా ఉన్నందున ఆయనను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. యూపీ కాంగ్రెస్ చీఫ్ అజయ్ కుమార్ లల్లూ తదితర కాంగ్రెస్ నేతలు ప్రియాంక గాంధీతోపాటు ఈ మౌన నిరసనలో పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను ఆ పదవి నుంచి తొలగించే వరకు పోరాటం కొనసాగిస్తానని 'రైతులకు న్యాయం' పేరుతో ఆదివారం వారణాసిలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రియాంక గాంధీ తెలిపారు. కేంద్ర మంత్రి కుమారుడు ఆశిష్ మిశ్రాను కాపాడేందుకు సీఎం యోగి ఎందుకు ప్రయత్నిస్తున్నారని ఆమె ప్రశ్నించారు.

# జాతీయ సైబర్ భద్రత చైతన్య మాసం (ఎన్ సిఎస్ఎఎమ్)-2021

న్యూఢిల్లీ, అక్టోబర్ 11:ప్రస్తుతం మనం ఒక సైబర్ కాలంలో జీవిస్తున్నాం. ఈ కాలం లో మన కార్యకలాపాలు అన్నిటిలోను డిజిటల్ సాంకేతికతలు సాయం చేస్తున్నాయి. ప్రత్యేకించి కోవిడ్ నేపథ్యం లో, ప్రతి ఒక్క రంగం డిజిటల్ మాధ్యమం పై ఆధారపడిపోవడాన్ని మనం గమనిస్తున్నాం. పరిస్థితి ఎలా ఉందంటే సైబర్ సెక్యూరిటీ కీలకమైందే కాక సైబర్ క్రిమినల్స్, మోసగాళ్ళు, హ్యాకర్స్ బారి నుంచి డేటా ను, నెట్ వర్క్ లను, సిస్టమ్స్ ను, వ్యక్తిగత గోప్యత ను కాపాడుకోవాలంటే అందుకు సైబర్ సెక్యూరిటీ ఎంతో అవసరమైంది గా మారిపోయింది.

సమాజం లో ప్రతి ఒక్క వర్గాని కి చెందిన, సమాజం లోని ప్రతి ఒక్క రంగానికి చెందిన డిజటల్ యూజర్ లు సైబర్ దాడులు చాలా వరకు ఏయే రకాలు గా జరుగుతూ ఉంటాయనేది తెలుసుకోవడం ముఖ్యం. అలాగే, వారిని వారు కాపాడుకోవడానికి భద్రమైన ఆన్ లైన్ అభ్యాసాల గురించి న అవగాహన ను కూడా ఏర్పరచుకోవలసి ఉంది. అంతేకాదు, నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ (ఎన్ఎస్ సిఎస్) సిఫారసు చేసిన మేరకు దేశం లో సైబర్ సంబంధిత దృఢత్వాన్ని కూడా పెంచుకోవలసి ఉంది. సైబర్ సెక్యూరిటీ విషయం లో జాగృతి ని వ్యాప్తి చేయాలనే ధ్యేయంతో ప్రపంచ వ్యాప్తం గా అక్టోబర్ నెల ను జాతీయ సైబర్ భద్రత చైతన్య మాసం (ఎన్ సిఎస్ఎఎమ్) గా పాటించడం జరుగుతోంది.

దీనికి అనుగుణంగానే, సిఇఆర్ టి – ఐఎన్, ఎన్ఐసి మరియు సి–డిఎసి లతో ఎలక్ట్రానిక్స్ ఎండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (ఎమ్ఇఐటివై) కలసి ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఎడ్యుకేషన్ ఎండ్ అవేర్ నెస్ (ఐఎస్ఇఎ) కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం లో భాగం గా వివిధ పద్ధతులలో ఒక విశిష్టమైన సాముదాయక జాగృతి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుంది. మన దేశం లో డిజిటల్ యుగం పౌరుల ను సైబర్ ప్రపంచం పట్ల అవగాహన కలిగి ఉండే విధంగాను, సురక్షత కు నోచుకొన్న నెటిజన్ లు గాను తీర్చిదిద్దాలి అనేది ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం గా ఉంది.

ఈ జాతీయ సైబర్ భద్రత చైతన్య మాసం లో తలపెట్టిన కార్యక్రమాల లో దేశం అంతటి నుంచి వేరు వేరు ప్రాంతాలకు చెందిన ప్రజలు పాలుపంచుకొని, సైబర్ జగతి లో పొంచి ఉండే అపాయాలు మరియు వేరు వేరు రకాల సైబర్ థ్రెట్స్ బారి నుంచి తమను తాము విజయవంతంగా కాపాడుకొనేందుకు అవసరమైన సమాచారాన్ని, జ్ఞానాన్ని సంపాదించుకోవాలని వారికి సూచించడం జరుగుతోంది.

# వేములవాడలో తూ..తూ మంత్రంగా బతుకమ్మ ఏర్పాట్లు

## -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి ఆరోపణ



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 11 (నేటి నిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లు తూ.. తూ మంత్రంగా చేసి అధికారులు చేతులు దులుపుకొన్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి ఆరోపించారు. సోమవారం వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్లోని రెండో బైపాస్ రోడ్డులో బతుకమ్మ తెప్ప వద్ద మంగళవారం జరిగే సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి విలేకర్లతో మాట్లాడుతూ బతుకమ్మ ఏర్పాట్లకు 20 లక్షలు మున్సిపల్ నుండి కేటాయించిన సరిగా ఏర్పాట్లు చేయ లేదని అధికారులు ప్రజాధనం దుర్విని యోగం చేస్తున్నారని విమర్శించారు. ఇట్టి అక్రమాలు నిరోధించడంలో పాలకవర్గం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. పట్టణం మొత్తం గుంతల మయంగా మారిందన్నారు. 20 లక్షలు ఎక్కడ ఖర్చు చేశారో.. ఏ గుంతలను పూడ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముట్టడిస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంగస్వామి యాదవ్, చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, పాత సత్య లక్ష్మి, కనికరపు రాకేష్, దురిశెట్టి అరుణ్ తేజ చారి, నాగుల విష్ణు ప్రసాద్, నాగుల రాము గౌడ్, తోట లహరి, వస్తాదు కృష్ణ గౌడ్, మర్రి పెల్లి రాజు, గేంట ల ప్రకాష్, దాడి మల్లేశం, నాగుల మహేష్, ఎర్ర శ్రావణ్,మేడే రాజు తదితరులు ఉన్నారు

# తిరుపతిలో చిన్న పిల్లల కార్డియాక్ సెంటర్ను ప్రారంభించిన జగన్

తిరుపతి, అక్టోబర్ 11:తిరుమలలో సోమవారం నాడు సీఎం జగన్ పర్యటించారు. ఈ మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. తిరుపతి బర్డ్ ఆసుపత్రిలో శ్రీ పద్మావతి చిన్న పిల్లల కార్డియాక్ సెంటర్ను సీఎం జగన్ ప్రారంభించారు. అనంతరం అలిపిరి వద్దకు చేరుకున్న సీఎం జగన్.. శ్రీవారి పాదాల వద్ద నుంచి తిరుమలకు నడక మార్గం, పై కప్పును, గోమందిరాన్ని ప్రారంభించారు. అనంతరం తిరుమలలోని బేడి ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకుని స్వామి దర్శనం చేసుకుంటారు. అనంతరం శ్రీవారి ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. స్వామివారి దర్శనం అనంతరం ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటారు. తర్వాత పద్మావతి అతిథి గృహానికి చేరుకుని, రాత్రికి అక్కడే బస చేస్తారు.

# కేంద్రం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు: కిషన్రెడ్డి



హైదరాబాద్ , అక్టోబర్ 11:కరోనా తగ్గిన తర్వాత కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనూ బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్రెడ్డి వెల్లడించారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నారాయణగూడ కేశవ మెమోరియల్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలకు కిషన్రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు.

పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల రామచంద్రారెడ్డి, స్థానిక కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మితో కలసి ఆయన బతుకమ్మ ఆడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవుడికి అర్పించే పూలతో బతుకమ్మ ఆడటం నిజంగా సంతోషదాయకమని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ ఉత్సవాన్ని ఇకపై కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా కృషి చేస్తానని వెల్లడించారు.

# చినజీయర్ స్వామి ఆశ్రమంలో జమ్మి మొక్క నాటిన సీఎం కేసీఆర్



హైదరాబాద్ , అక్టోబర్ 11: రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్లోని చినజీయర్ స్వామి ఆశ్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్.. జమ్మి మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో చినజీయర్ స్వామి, జూపల్లి రామేశ్వర్ రావు, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్తో పాటు పలువురు పాల్గొన్నారు. సోమవారం మధ్యాహ్నం చినజీయర్ ఆశ్రమానికి సీఎం కేసీఆర్ కుటుంబ సమేతంగా వెళ్లిన విషయం తెలిసిందే. ముచ్చింతల్ ఆశ్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్కు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్తో పాటు ఆయన కుటుంబ సభ్యులను శాలువాలతో చినజీయర్ స్వామి సత్కరించి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జీవ ప్రాంగణంలోని కుటీరంలో చినజీయర్ స్వామితో సమావేశమైన సీఎం కేసీఆర్.. భగవత్ రామానుజచార్య ప్రాజెక్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత, నటుడు నేదుముడి వేణు మృతి

తిరువనంతపురం, అక్టోబర్ 11:: మలయాళీ నటుడు, జాతీయ అవార్డు గ్రహీత నేదుముడి వేణు ఇవాళ కన్నుమూశారు. ఆయన వయసు 73 ఏళ్లు. తిరువనంతపురంలోని ఓ ఆస్పత్రిలో ఆయన తుదిశ్వాస విడిచారు. గత కొన్నాళ్ల నుంచి కాలేయ సంబంధిత రుగ్మతలతో ఆయన చికిత్స పొందుతున్నారు. థియేటర్ ఆర్టిస్టుగా ఆయన తన కెరీర్ను ప్రారంభిం చారు. థంబు సినిమాలో ఆయన చలనచిత్ర రంగ ప్రవేశం చేశారు. మలయాళం, తమిళంలో సుమారు 500 సినిమాల్లో నటించారు. అనేక చిత్రాల్లో చాలా పవర్ఫుల్ క్యారెక్టర్లతో వేణు ఆకట్టుకున్నారు. సీరియస్ నటనతో పాటు.. కామిడీ పాత్రల్లోనూ ఆయన అలరించారు. అరవం, విదపారాయుమ్ మున్పే, కల్లన్ పవిత్రన్, చామరం, భారతం, ఒరు మిన్నమినుగ్నైట్, మురుగువేత్తం, చిత్రం, తెన్మావిన్ కంబాద్, హిజ్ హైనెస్ అబ్దుల్లా, మార్గం, అరింపర చిత్రాల్లో ఆయన నటించారు. నేదుముడి వేణి మూడు జాతీయ ఫిల్మ్ అవార్డులను గెలుచుకున్నారు. ఆరు కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డులను కూడా ఆయన సొంతం చేసుకున్నారు. కొన్ని సినిమాలకు వేణు స్క్రీన్రైటర్గా ఉన్నారు. నటనతో పాటు మృదంగం వాయించడంలోనూ వేణు దిట్ట.

# 'దేశ్ కే మెంటర్' కార్యక్రమాన్ని ప్రారంభించిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 11: దేశ రాజధాని ఢిల్లీలో 'దేశ్ కే మెంటర్' కార్యక్రమాన్ని సీఎం అరవింద్ కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ప్రారంభించారు. ఈ కార్యక్రమం కింద ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కెరీర్ ఎంపికపై వివిధ రంగాలలో విజయం సాధించిన వ్యక్తులు మార్గదర్శకత్వం వహిస్తారు. విద్యార్థులు జీవితంలో ఉన్నతంగా రాణించేందుకు తమ విలువైన సూచనలు, సలహాలు అందిస్తారు.

చాలా మంది పిల్లలకు తమ ఆలోచనను బహిర్గతం చేసే సామర్థ్యం పరిమిత స్థాయిలో ఉంటుందని సీఎం అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. చదువులో మంచిగా ఉంటే, డాక్టర్ లేదా ఇంజనీర్ కావాలని అనుకుంటారని, తాను కూడా చిన్నప్పుడు అలాగే అనుకునే వాడినంటూ గుర్తు చేసుకున్నారు.

విద్యార్థులు తాము ఎంచుకునే రంగం గురించి మంచి మెంటర్లు పూర్తి అవగాహన కల్పించడంతోపాటు వారికి అన్ని విధాలా మార్గదర్శకత్వం వహిస్తారని సీఎం అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. విద్యార్థులే స్వయంగా తమ కెరీర్కు గైడెన్స్ ఇచ్చే మెంటర్ను ఎంచుకోవచ్చని వివరించారు.

# రూ. 2.81 కోట్లతో వే సైడ్ మార్కెట్ నిర్మాణం : మంత్రి నిరంజన్ రెడ్డి



వనపర్తి, అక్టోబర్ 11:: జిల్లా కేంద్రంలో రూ.2.81 కోట్లతో వే సైడ్ మార్కెట్ నిర్మాణం చేపడుతున్నామని వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని పెబ్బేరు రోడ్లో వే సైడ్ మార్కెట్ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేసి మాట్లాడారు. రైతులకే వే సైడ్ మార్కెట్లో అమ్మకాలకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా వే సైడ్ మార్కెట్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.


ప్రభుత్వం, అధికారులు కలిసి పని చేస్తేనే ప్రజలకు ఆశించిన ఫలితాలు లభిస్తాయన్నారు.

ఎంత చిత్తశుద్ధితో పనిచేస్తే అంత త్వరగా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పట్టణం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో దానికి తగినట్లు ముందుచూపుతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. కొత్త జిల్లాలు ఏర్పడి నేటికి ఐదేళ్లు అవుతుందన్నారు. ఈ రోజు గుర్తుండాలని వే సైడ్ మార్కెట్ కు శంకుస్థాపన చేస్తామని స్పష్టం చేశారు.

త్వరలో కలెక్టరేట్, వైద్య కళాశాలలకు ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేస్తాని మంత్రి తెలిపారు. వే సైడ్ మార్కెట్ లో 20 ప్లాట్ ఫార్మాల నిర్మాణంతో 78 మంది విక్రేతలకు అవకాశాలు ఉంటాయన్నారు. జిల్లా దవాఖానలో 50 బెడ్లు, నియోజకవర్గంలోని ఇతర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇప్పటికే 50 బెడ్ల ఏర్పాటు చేశామన్నారు.

అప్పాయపల్లి సమీపంలో అదనంగా మంజూరైన పడకలు, ప్రహరీ గోడ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి సహకారం అందిస్తున్న సిజెంటా కంపెనీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సిజెంట సంస్థ తరఫున కేసీ రవి, సంస్థ ప్రతినిధులు వైద్యనాథన్, జగదీశన్, నారాయణ తదితరులు ఉన్నారు.

# 4 గేట్ల ద్వారా నీటి విడుదల



కేతేపల్లి, అక్టోబర్ 11:: మూసీ ప్రాజెక్టు నాలుగు గేట్ల ద్వారా సోమవారం దిగువకు నీటిని విడుదల చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి 13942.84 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తుంది.

ప్రాజెక్టు 4క్రస్టు గేట్ల ద్వారా దిగువకు 13,374.84 క్యూసెక్కులు, కాలువల కు 469 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 645 అడుగులు(4.46 టీఎంసీలు) కాగా ప్రస్తుతం 642 అడుగు లుగా (3.69 టీఎంసీలు) నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

# హనుమకొండలో ఆటో, కారు ఢీ.. వ్యక్తి మృతి

హనుమకొండ, అక్టోబర్ 11:: హనుమకొండలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కమలాపూర్ మండలం ఉప్పల్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఆటో, కారు ఢీకొన్న ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందారు. ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబ సభ్యులు రోడ్డుపై ఆందోళనకు దిగారు. తమకు న్యాయం కావాలంటూ నిరసనకు దిగారు. దీంతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు.

# ఖమ్మంలో రికార్డు స్థాయి ధర పలికిన తెల్లబంగారం..

ఖమ్మం, అక్టోబర్ 11: : ఖమ్మంలోని వ్యవసాయ మార్కెట్లో తెల్లబంగారం రికార్డు స్థాయి ధర పలికింది. సోమవారం పత్తియార్డులో జరిగిన ఆన్లైన్ బిడ్డింగ్లో ఖరీదుదారులు పోటాపోటీగా బిడ్ చేయడంతో క్వింటా రూ.7,700 పలికింది. దీంతో పంటను మార్కెట్కు తీసుకవచ్చిన రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఉదయం జరిగిన ఆన్లైన్ బిడ్డింగ్(ఈ నామ్)లో గరిష్ట ధర క్వింటాల్ రూ 7,700 పలుకగా, మధ్య ధర రూ 7,200, కనిష్ట ధర రూ 5వేలు పలికింది.

గత కొద్ది రోజుల నుంచి మార్కెట్కు వానాకాలం సాగు చేసిన పంటను రైతులు తీసుకువస్తున్నారు.

గత సంవత్సరం భారత పత్తి సంస్థ(సీసీఐ) క్వింటాల్ మద్దతు ధర రూ 5,725 చొప్పున ఖరార్ చేసి కొనుగోలు చేసింది. ఈ సంవత్సరం సీసీఐ మద్దతు ధర రూ 6,025 నిర్ణయించడం జరిగింది. గత సంవత్సరంతో పోల్చుకుంటే ఈ సంవత్సరం జిల్లాలో పత్తి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది.

దీంతో పంట ఉత్పత్తులు తగ్గే అవకాశం ఉన్నందున సదరు వ్యాపారులు మొదటి నుంచే పోటీపడి పంటను కొనుగోలు చేస్తున్నారు. ఏదేమైన గత 15 రోజుల నుంచి అంచెలంచెలుగా తెల్లబంగారానికి రెక్కలు వస్తూ ఏకంగా రాష్టంలోనే తొలిసారిగి రికార్డు స్థాయి ధర పలకడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. దీంతో ఈ సంవత్సరం పొరుగు జిల్లాల రైతులు ఖమ్మం మార్కెట్కు బారీగా పంటను తీసువచ్చే అవకాశం ఉంది.

# విద్యార్థులను తిరిగి పాఠశాలలో నమోదు చేయడానికి, ప్రోత్సహించడానికి మరియు మద్దతు ఇవ్వడానికి 'బ్యాక్ టు స్కూల్' కార్యక్రమం

హైదరాబాద్ , అక్టోబర్ 11: క్వాల్కామ్ ఇండియా పై). లిమిటెడ్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్)లో భాగంగా వారి కమ్యూనిటీ–బేస్డ్ కార్యక్రమము, 'అకి)తి: బ్యాక్ టు స్కూల్' పా)రంభించబడింది.

క్వాల్కామ్ అకి)తి? కార్యక్రమం కింద యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ (జచిఊ) ద్వారా టా)న్స్ఫార్మ్ స్కూల్స్, పీపుల్ ఫర్ యాక్షన్ భాగస్వామ్యంతో విజయదశమి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణలోని హైదరాబాద్లోని లోధా కమ్యూనిటీ సెంటర్లో ఈ కార్యక్రమము లాంచనంగా పా)రంభించబడింది.

కోవిడ్ మహమ్మరి కారణంగా పాఠశాలలు మూసివేసిన సందర్భంగా పాఠశాలలు ఆన్లైన్, డిజిటల్ పద్ధతుల్లో విద్యార్థులకు బోధనాతరగతులను నిర్వహించాయి. కాని ఇలాంటి ఆన్లైన్, డిజిటల్ బోధన పద్ధతులు బలహీన, పేద మరియు మురికివాడల్లో నివసించే కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అందుబాటులో లేకపోవటం చేత ఈ వర్గాలకు చెందిన విద్యార్థుల చదువులో అంతరాయం ఏర్పడింది. పరిస్థితులు క్రమంగా మాములుగా అవుతున్నందున ఇప్పుడిప్పుడు చాలావరకు తిరిగి పాఠశాలలు తెరుచుకుంటున్నాయి. అయితే పాఠశాలలు మూసివేసిన కారణంగా ఈ వర్గాలకు చెందిన విద్యార్థుల చదువులో అంతరాయం ఏర్పడంతో వారు మళ్ళీ పాఠశాలలకు రావడానికి ఉత్సాహం చూపడం లేదు. అలాగే వారి తల్లితండ్రులకు ఇంకా మహమ్మరి పట్ల ఉన్న అపోహల కారణంగా కూడా వారి పిల్లలను పాఠశాలలకు పంపడం లేదు.

ఇలా తమ విద్యను నిలిపివేసే ప్రమాదం ఉన్న విద్యార్థులను, ముఖ్యంగా బలహీన, పేద మరియు మురికివాడల్లో నివసించే కుటుంబాలకు చెందిన విద్యార్థులను, గుర్తించడం మరియు తిరిగి వారిని పాఠశలల్లో నమోదు అయ్యేట్లు చూడాడం ఈ చొరవ లక్ష్యం.

Printed, Published and owned by VEENADAS,at
Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
**RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.